జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం, ఏప్రిల్ 23, 2024 పేజీలు : 06

# రాజన్న ఆలయంకు రూ.119.72 కోట్ల ఆదాయం



వేములవాడ, ఎప్రిల్ 22, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంకు రికార్డు స్థాయి ఆదాయం వచ్చింది. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం రూ.119 కోట్ల 72లక్షల 80వేల 241 నికర ఆదాయం సమకూరినట్లు ఈవో కృష్ణ ప్రసాద్ సోమవారం తెలిపారు. ఈ యేడు మేడారం సమ్మక-సారక జాతర రావడంతో ఆలయానికి భక్తుల మిగతా 2లో..


# అట్టహాసంగా వెలిచాల నామినేషన్

05

- అడుగడుగునా నీరాజనాలు పలికిన ప్రజానీకం
- 50 వేల పైచిలుకు కార్యకర్తలతో భారీ ర్యాలీ
- ప్రతిమ సెంటర్లో భారీ గజమాలతో సత్కారం




# జోరుగా అక్రమ వడ్డీ వ్యాపారం



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి) : రాను రాను వడ్డీ వ్యాపారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. గోరంత అప్పు ఇచ్చి కొండంత వడ్డీ వసూలు చేస్తున్నారు. ఎదుటి వారి అవసరం, కష్టాలు ఆసరాగా చేసుకొని వడ్డీ వ్యాపారులు పడగ విప్పుతున్నారు. మెట్ పల్లి డివిజన్ పరిధిలో అక్రమ ఫైనాన్స్, మైక్రో ఫైనాన్స్ వల్ల గతంలో ఎన్నో కుటుంబాలు బలయ్యాయి. అధిక వడ్డీ వసూలు చేస్తూ బాధితులకు నరకయాతన చూపిస్తున్నారు. కనీసం రూ. 5 నుంచి రూ. 20 వరకు వడ్డీకి అప్పులు ఇస్తున్నారు. అధిక వడ్డీలు కట్ట లేక అనేక కుటుంబాలు రోడ్డున మిగతా 2లో..

- నిబంధనలను తుంగలో తొక్కుతున్న అక్రమ వ్యాపారులు
- కుదువలో ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లు, డాక్యుమెంట్లు, బంగారు ఆభరణాలు
- ఇటీవల మెట్ పల్లి డివిజన్ లో పోలీసుల విస్తృత దాడులు
- అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తే చర్యలు తప్పవంటున్న పోలీసులు

# బండి సంజయ్ బంపర్ ఆఫర్

**80 నుండి 100 శాతం ఓటింగ్ చేయిస్తే రూ.10 వేల ప్రోత్సాహకం..**

**ఎన్నికల సంఘం చేస్తున్న కృషిలో స్వచ్ఛంద సంస్థలు, పార్టీలు భాగస్వామి కావాలి.**



ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ పార్టీ నాయకులకు బంపర్ ఆఫర్ ఇచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 80 నుండి 100 శాతం ఓటింగ్ నమోదయ్యేలా క్రుషి చేసిన వారికి రూ.10 వేల ప్రోత్సాహక నగదు అందజేస్తామన్నారు. ఈరోజు హుస్నాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన ఎస్టీ మోర్చా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ ''రాష్ట్రంలో ఓటింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల కమిషన్ చాలా కష్టపడుతోంది. అందులో భాగంగా ఎన్నికల సంఘానికి పూర్తిగా సహకరించాలే. స్వచ్ఛంద సంస్థలతోపాటు అన్ని రాజకీయ పార్టీలు మిగతా 2లో..

# పాఠశాలలకు వేసవి సెలవులు వచ్చేశాయి

- రేపటి నుంచి జూన్ 11వరకు వేసవి సెలవులు
- మొత్తం వేసవి సెలవులు 49రోజులు
- సోమవారం తో ముగిసిన పరీక్షలు
- విద్యార్థులు ఇన్స్టాగ్రామ్ ఐడీలు, వాట్సాప్ నెంబర్ల సేకరణ
- నేడు ఇంటిబాట పట్టనున్న గురుకుల హాస్టల్ విద్యార్థులు



జమ్మికుంట, ఏప్రిల్22( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలకు 1 నుంచి 9వ తరగతి వరకు రేపటి నుంచి వేసవి సెలవులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.. ఏప్రిల్ 23 పాఠశాలలకు చివరి పనిదినం కాగా ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు సెలవులని, వేసవి సెలవులు మొత్తం 49 రోజుల అనంతరం తిరిగి జూన్ 12వ తేదీన పాఠశాలలు పున: ప్రారంభమవుతాయని విద్యాధికారులు తెలిపారు... సంవత్సరం మొత్తం పుస్తకాలతో కుస్తిపట్టిన విద్యార్థులు సోమవారం తో పరీక్షలు పూర్తి కావడంతో విద్యార్థులు ఆనందంలో చిందులు వేస్తున్నారు... ప్రభుత్వ గురుకుల పాఠశాలల మిగతా 2లో..

# కాంగ్రెస్ ప్రభుత్వంపై జనంలో నమ్మకం పోయింది

- ప్రజల పక్షాన కొట్లాడుదాం
- బలమైన ప్రతిపక్షంగా ఉన్నాం
- సమిష్టిగా కృషి చేస్తే కరీంనగర్ పార్లమెంట్ మనదే
- బండి సంజయ్ పై వ్యతిరేకత ఉంది
- ప్రచారంలో ఆర్భాటాలకు దూరంగా ఉండాలి
- ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్, బీజేపీలు చేసిన మోసాలపై చర్చించండి
- మే 10న సిరిసిల్లలో కేసీఆర్ రోడ్ షో..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్
- సిరిసిల్ల పట్టణ క్లస్టర్ స్థాయి కార్యకర్తలతో సమావేశం
- పార్లమెంటు ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం



సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి) ప్రజల సమస్యలే ఎజెండాగా, కాంగ్రెస్, బీజేపీ మోసాలను ఎండగడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కొట్లాడుదామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.సిరిసిల్ల పట్టణంలో తెలంగాణ భవన్ లో సోమవారం పట్టణ క్లస్టర్ స్థాయి సమావేశంలో పాల్గొని పార్లమెంటు ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో చాలా స్థానాల్లో స్వల్ప మెజారిటీ మిగతా 2లో..

# పాఠశాలలకు వేసవి సెలవులు వచ్చేశాయి

మొదటిపేజీ తరువాయి...

విద్యార్థులకు నేడు వారి తల్లిదండ్రుల తో ఇంటిబాట పట్టనున్న నేపథ్యంలో వేసవి సెలవులు రావడంతో సంతోషంగా విద్యార్థులు ఒకరి ఇన్స్టాగ్రామ్ ఐడీలు, వాట్సాప్ నెంబర్ లు సేకరించి భద్రపరుచుకుంటున్నారు.. సెలవులలో బంధుమిత్రుల ఇంటి వద్ద వారు చేసే రీల్స్ ఫోటోలు లైకులు షేర్లు చేయాలని ఇప్పటినుండి ఒప్పందాలు చేసుకుంటు ఆటోగ్రాఫ్ లు రాస్తున్నారు..సెలవుల నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలలు తరగతులు నిర్వహిస్తే యాజమాన్యాలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు హెచ్చరించారు. తెలంగాణలో ఇప్పటికే ఇంటర్, పదో తరగతి పరీక్షలు కూడా ముగిసిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు వేసవి సెలవులను ప్రకటించారు.

**సెలవుల్లో సేద తీరుతూ...**

నిత్యం పాఠశాలకు వెళ్లి పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులకు వేసవి సెలవులు ఒక ఆట విడుపు. పుస్తకాలు, యూనిఫాం, లంచ్‌బాక్స్ పక్కన పెట్టి నచ్చిన బంధువుల ఇంటికి వెళ్లి సేద తీరడం, జాతరలు విహార యాత్రలు తిరగడం, మిత్రులతో మెచ్చిన ఆటలు ఆడుకోవడంలో ఆ మజానే వేరు. చదువు జ్ఞానాన్ని ఇస్తే ఆటలు ఉల్లాసాన్ని, ఉత్సాహన్ని ఇస్తాయి.

**ఎండలో తిరగవద్దు:**

వేసవి సెలవులు వచ్చినందున విద్యార్థులు ఎండలో తిరగొద్దు. వేసవి తాపానికి కొందరు విద్యార్థులు చెరువులు, కుంటల వైపు ఈతకు వెళ్తుంటారు. అలాంటి వారిపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి...ప్రతి సంవత్సరం ఈతకు వెళ్లిన విద్యార్థుల మృతి వార్తలు చదువుతుంటాం కాబట్టి తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో విద్యార్థులు ఇంటి పట్టునే ఉండి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై జనంలో నమ్మకం పోయింది



మొదటిపేజీ తరువాయి..

తేడాలో కాంగ్రెస్ విజయం సాధించింది. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పై వంద రోజుల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకే విజయావకాశాలు మెండుగా ఉన్నాయి. కాంగ్రెస్ కు ఓటు వేయకపోతే ఫ్రీ బస్సు తీసేస్తాం అంటున్నరు. ప్రజలు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ మోసపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి. ఐదేళ్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్ కు చేసిందేమీ లేదు. ఐదేళ్లలో ఒక్క పాఠశాల, ఒక్క కళాశాల తీసుకొచ్చాడా ? ఒక్క గుడి కట్టాడా ? ఒక్క పరిశ్రమనైనా తీసుకొచ్చారా. ఒక్క రూపాయి పని చేయని బండి సంజయ్ కు ఓట్లు అడిగే అర్హత లేదు. మోడీ పదేండ్ల పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయి. తెలంగాణకు ఏమి చేయని బిజెపి కి, కరీంనగర్ కు నయాపైసా పని చేయని బండి సంజయ్ కు ఓటు ఎందుకు వేయాలో ప్రజల్లో చర్చ పెట్టాలి. రాష్ట్రంలో 8 నుంచి 10స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచే ఛాన్స్ ఉందని పలు సర్వే సంస్థలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపు వలన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 10న కేసీఆర్ రోడ్ షో సిరిసిల్లలో ఉంటుంది. ప్రతి కార్యకర్త తరలివచ్చి విజయవంతం చేయాలి. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం లబ్ధి పొందిన నాయకులు పార్టీని వీడి వెళ్తున్నారు. కష్ట కాలంలో నా వెంట నిలిచిన మీకు నేను అండగా ఉంటాను. భవిష్యత్తు లో స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ గెలుపు కోసం కష్టపడ్తాను. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై పార్టీలో చేరాలని ఒత్తిడి చేస్తున్నారు, కాంగ్రెస్ లో చేరని వారిపై అక్రమ కేసులు పెడుతూ వేధింపులకు గురి చేస్తున్నారు. ఎవరు కూడా అధైర్యపడొద్దు అందరికి అండగా ఉంటాను.

# జోరుగా అక్రమ వడ్డీ వ్యాపారం

మొదటిపేజీ తరువాయి

పడుతున్నాయి. మెట్ పల్లి డివిజన్ లో ప్రతియేట రూ.లక్షల్లో వడ్డీ వ్యాపారం జరుగుతోందని బాహాటంగా విమర్షలున్నాయి. సులభ వాయిదా పద్ధతిలో చెల్లించవచ్చు అంటూ ఆశ చూపుతూ అక్రమంగా వ్యాపారం కొనసాగిస్తున్న కొందరి కేటు గాళ్ళ కథనం వార్తాపత్రికలలో ప్రచారం అవడం గమనార్హం. ఇందులో గిరిగిరి దందా నడిపే వారే అధికంగా ఉంటారు. వీరిని ఎక్కువగా చిరువ్యాపారులు ఆశ్రయిస్తారట. రూ.10 వేలు అప్పుగా కావాలనుకున్న వారికి రూ.వెయ్యి కోత విధించి రూ.9 వేలు ఇస్తారట. వీరి నుంచి రోజుకు రూ.500 చొప్పున 20 రోజుల్లో రూ.10 వేలు వసూలు చేస్తున్నారనే విమర్శలున్నాయి. మరికొంతమంది వంద రూపాయలకు రూ.5 నుంచి రూ.15 చొప్పున వడ్డీ వసూళ్లకు పాల్పడుతున్నారట. వారానికి కొంత చెల్లిస్తే సరిపోతుంది అంటూ మూడు నెలల కాలపరిమితిని విధిస్తారట. కానీ, చివరికి మొత్తం చెల్లించేటప్పటికి తీసుకున్న దానికంటే త్రిబుల్ చెల్లించవలసిన పరిస్థితి ఎదురవుతుందని కొందరు చెప్పుకుంటున్నారు. ఎందుకు ఇంత వసూలు చేస్తున్నారని ప్రశ్నిస్తే ఇది వడ్డీ వ్యాపారం, ఇలానే ఉంటుంది. మీరు ఒకవేళ చెల్లించలేకపోతే మీరు ఇచ్చిన ప్రాంసరీ నోటు, మీరు సంతకం చేసిన ఖాళీ చెక్ మా వద్ద ఉన్నాయంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి.

**డివిజన్ లో దర్జాగా వడ్డీ దందా..**

మెట్ పల్లి డివిజన్ లో అక్రమ వడ్డీ వ్యాపారం దర్జాగా కొనసాగుతుంది. ఈ దందా నిర్వహిస్తున్న పలు అక్రమ వడ్డీ వ్యాపారులు దర్జాగా కొనసాగుతుండడం విశేషం. అత్యధికులు అనుమతి లేకుండానే ఈ దందా కొనసాగిస్తున్నట్లు సమాచారం. మనీ లెండింగ్ చట్టానికి తూట్లు పొడుస్తోన్నారు. చట్టాన్ని గుర్తించే అధికారులకు నజరానాలు అందుతుండడంతో బహిరంగంగానే తమ వ్యాఖ్యసాగిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మెట్ పల్లి డివిజన్ లో ఎక్కడా లేని ఈ అక్రమ వ్యాపారం లక్షలలో సాగుతోందట. బాధితుల్లో అత్యధిక రైతులు, చిరు వ్యాపారులు, మధ్య తరగతి ప్రజలే ఉంటున్నారు.

**ప్రభుత్వ నిబంధనలు ఏం చెబుతున్నాయి..**

వడ్డీ వ్యాపారం చేయడానికి ప్రభుత్వం కొన్ని ప్రత్యేక నిబంధనలు విధించింది. వడ్డీ తీసుకునే ప్రజలపై భారం పడకుండా, ఇబ్బందులు కలగకుండా చట్టాలను రూపొందించింది. దీని కోసం మనీ లెండింగ్ యాక్టును అమలులోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ అనుమతి తీసుకుంటేనే వడ్డీ వ్యాపారం చేయొచ్చు. దీని కోసం తహసీల్దార్ కార్యాలయంలో ఫారాలు పూరించి నియామకంలో చేయించుకోవాలి. వడ్డీ ఏడాదికి నిర్ణీత శాతంలోపు మాత్రమే తీసుకోవాలి. ఎన్ని నెలలు వడ్డీ ఇస్తారో దాని విభజించుకోవాలి. ఏటా లెక్కలు అధికారులు పరిశీలించాలి. దీనికి తోడు ఈ వ్యాపారానికి ఆదాయ పన్ను చెల్లించాలి. కానీ ఇక్కడ వ్యాపారులు ఈ అనుమతులు తీసుకోవడం లేదు.

**డైలీ, వీక్లీ, నెలవారి అంటూ అధిక వడ్డీల, చిట్టి డబ్బుల వసూళ్లు**

రోజువారి, వారాంతపు, నెలవారి ఫైనాన్సుల పేరిట తూతూ మంత్రంగా తీసుకున్న అనుమతులతో, ప్రభుత్వ అధికారులకు దొంగ లెక్కలు చూయిస్తూ ప్రభుత్వానికి ఇన్కమ్ టాక్స్‌ను ఎగ్గొడుతూ.. అమాయక నిరుపేద ప్రజలకు వ్యాపారులకు బురిడీ కొడుతూ వడ్డీ వద్ద ప్రాంసరీ నోట్లలో ఖాళీలను ఉంచుతూ నిరుపేద ప్రజల నుంచి దర్జాగా వడ్డీలను వసూలు చేస్తూ ఈ అక్రమ వ్యాపారాన్ని దర్జాగా కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ ఫైనాన్స్, చిట్టి వ్యాపారాలను అరికట్టాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో పడి చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమాయక నిరుపేద ప్రజల, చిరు వ్యాపారాలు చేసుకునే వ్యాపారుల అవసరాలను ఆసరాగా తీసుకొని ఇష్టారితిన అధిక వడ్డీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ లు, అక్రమ చిట్టి వ్యాపారాలు నడిపే అక్రమార్కుల ఆగడాలు తట్టుకోలేక చిరు వ్యాపారులు, అమాయక నిరుపేద ప్రజలు రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొంది.

**అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు...**

మెట్ పల్లిలో జరుగుతున్న అక్రమ వడ్డీ వ్యాపారంపై ఇటీవల పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. అప్పు తీసుకోవడం, ఇవ్వడం నేరం కాదని, కానీ ఆర్‌బీఐ నియమ నిబంధనల ప్రకారం చట్ట బద్ధంగా వ్యాపారం చేయాలని పోలీసులు సూచిస్తున్నారు. గత పది రోజుల మెట్‌పల్లి పట్టణంతో మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో గల పలువురు వడ్డీ వ్యాపారుల ఇళ్ల పోలీసులు తనిఖీ చేశారు. సంఘటనలో రూ.లక్షల నగదు, కొన్ని బాండ్ పేపర్లు, ప్రామిసరీ నోట్స్, చెక్ బుక్కులు, చెక్‌లు, సేల్ డీడ్ డ్యాక్యూ మెంట్లు, వ్యవసాయ పట్టా పాసు బుక్కులు, తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం డివిజన్ లో జరుగుతున్న వడ్డీ వ్యాపారానికి నిదర్శనంగా నిలుస్తోంది. అయితే పోలీసులు ఎన్ని దాడులు చేసినప్పటికీ అక్రమ వడ్డీ వ్యాపారులు తమ బుద్ధిని మార్చుకోవడం లేదన్నట్లు తెలుస్తోంది. మళ్లీ కొన్ని రోజుల విరామం తర్వాత ఎప్పటిలాగే వడ్డి వ్యాపారని కొనసాగిస్తుండడం విశేషం.

**కేసులు నమోదు చేస్తాం : మెట్ పల్లి ఎస్సై**



మెట్ పల్లి పరిధిలో కొందరు అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. అలాంటి వారిపై ఇటీవల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలో విస్తృతంగా సోదాలు నిర వ్హహించాము. కొంత మ ందిపై కేసులు సైతం నమోదు చేశాం. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి లైసెన్స్ హోల్డర్లు మాత్రమే వడ్డి వ్యాపారం చేసుకోవచ్చు. ఎలాంటి అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటాము. అక్రమ వడ్డీ వ్యాపారంపై ఎలాంటి సమాచారం ఉన్నా బాధితులు నేరుగా వచ్చి ఫిర్యాదు చేస్తే అవసరమైన చర్యలు తీసుకుంటాము.

# రాజన్న అలయంకు రూ.119.72 కోట్ల ఆదాయం

మొదటిపేజీ తరువాయి..

తాకిడి తాకిడి పెరిగి ఎక్కువ మొత్తంలో ఆదాయం సమకూరినట్లు చెప్పారు. ఈ ఆదాయంలో సింహభాగం రూ.32.74 కోట్లు హుండీ ద్వారా లభించగా, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.21.81కోట్లు, కోడె టికెట్ల విక్రయం ద్వారా రూ.22కోట్లు, లీజులు, లైసెన్స్‌ల ద్వారా రూ.15.50 కోట్లు, వడ్డీల ద్వారా రూ.5.55 కోట్లు, ధర్మశాలల ద్వారా రూ.4.36కోట్లు, కల్యాణం టికెట్ల ద్వారా రూ.3.55 కోట్లు, అభిషేకం టికెట్ల విక్రయం ద్వారా రూ.2.79 కోట్లు, శీఘ్ర దర్శనం టికెట్ల ద్వారా రూ.2.37 కోట్లు, కేశఖండనం టికెట్ల ద్వారా రూ.2.13 కోట్ల ఆదాయం వచ్చింది. అలాగే ఇతరత్రా వాటి ద్వారా రూ.6.92 కోట్ల ఆదాయం లభించింది. ఇక గత సమ్మక్క సారక్క జాతర(2021-22) టైంలో ఆలయానికి రూ.87.78కోట్లు ఆదాయం రాగా, ఈ ఏడాది అదనంగా మరో రూ.31.94కోట్ల ఆదాయం సమకూరింది. ఆర్థిక సంవత్సరంలో నికర ఆదాయం రూ.100కోట్ల దాటడమే కాకుండా రికార్డు స్థాయిలో సమకూరినట్లు ఆధికారులు వెల్లడించారు.

# బండి సంజయ్ బంపర్ ఆఫర్

మొదటిపేజీ తరువాయి..

భాగస్వాములు కావాలి. తద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకుందాం. అందులో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్ని పోలింగ్ బూతుల్లో 80 నుండి 100 శాతం ఓటింగ్ నమోదయ్యేలా క్రుషి చేస్తారో, వారందరికీ రూ.10 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతి అందిస్తాం."అని తెలిపారు. ఎన్నికల్లో ఎవరైనా సరే తమకు నచ్చినట్లుగా ఏ పార్టీకైనా ఓటేసుకోవచ్చని, అందులో అభ్యంతరం లేదని చెప్పిన బండి సంజయ్ ప్రతి ఒక్కరికీ ఈ విషయంలో అవగాహన పెంపొందించి ఓటింగ్ శాతం నమోదయ్యేలా క్రుషి చేయాలని కోరారు

# కాషాయమైన అంజన్న క్షేత్రం

**ప్రారంభమైన హనుమాన్ జయంతి ఉత్సవాలు**
**రామ హనుమాన్ నామస్మరణతో**
**మారుమోగిన అంజన్న క్షేత్రం**

మల్యాల, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) చిన్న హనుమాన్ జయంతికి వేల సంఖ్యలో దీక్షా స్వాములు భక్తులు పాదయాత్రతో వాహనాలతో చిన్న హనుమాన్ జయంతికి కొండగట్టు పుణ్యక్షేత్రాన్ని చేరుకోవడంతో కాషాయమై రామనామ స్మరణలతో మారుమోగింది. తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు అంజన్న సన్నిధిలో సోమవారం శ్రీ హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి కొండగట్టు పుణ్యక్షేత్రం దీక్ష స్వాములు భక్తులతో కాషాయం అయ్యింది. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైన ఆంజనేయ స్వామికి భక్తితో మండల 41 రోజులు,అర్థ మండల 21 రోజులు,పావు మండల 11 రోజుల దీక్షలు తీసుకున్న స్వాములు భక్తితో దీక్షాకాలంలో స్వామిని కొలిచి చిన్న హనుమాన్ జయంతి స్వామిని దర్శించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ కర్ణాటక ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి మరియు రాష్ట్రంలోని నలుమూలల నుండి పాదయాత్రతో వాహనాలలో వేల సంఖ్యలో అంజన్న క్షేత్రానికి చేరుకుంటున్నారు.ఎండ తీవ్రతతో మధ్యాహ్న సమయంలో సేద తీరుతున్న దీక్ష స్వాములు భక్తులు సాయంత్రం మరియు వేకువజాము నుంచే కొండపైకి చేరుకొని స్వామివారిని దర్శించుకుంటున్నారు. వేల సంఖ్యలో దీక్షా స్వాములు మాలవిరమణ చేసి,కేశఖండనం చేసుకుని,కోనేటిలో స్నానం చేసి స్వామిని దర్శించుకుని ప్రసాదాలు తీసుకుని తిరుగు ప్రయాణమవుతున్నారు. ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసిన అధికారులు వేల సంఖ్యలో దీక్షా సమూలపాల్గొని విరమణ చేస్తారు కాబట్టి ప్రత్యేక మాల విరమణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఒక్కసారి ఒక్కసారి 200 స్వాములు విరమణ చేసేటట్లుగా ఏర్పాటు చేశారు.కేశఖండనం చేసుకుని స్వాములకు భక్తులకు మూడుచోట్ల ఏర్పాటు చేశారు. పుణ్యక్షేమ ఆచరించేందుకు కొన్నిట్లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ షవర్లను ఏర్పాటు చేశారు.స్వామి దర్శనానికి క్యూలైన్లను ఏర్పాటు చేశారు.ఆలయ పరిసరాలు వేసవికాలం కృష్ణ చలో పందిళ్లు,కాళ్లు కాలకుండా కాయర్ మ్యాట్స్ ఏర్పాటు చేశారు.ఎవరైనా తప్పుపైన ఎప్పటికప్పుడు ఆలయ సమాచారం అందించేందుకు వీలుగా కంట్రోల్ నుంచి పర్యవేక్షిస్తున్నారు.ఎవరికైనాకస్మాత్తుగా ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడితే వైద్యం చేసేందుకు ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు.భక్తులకు సరిపడా లడ్డు పులిహోర ప్రసాదాలను తయారుచేసి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా అందజేస్తున్నారు.వాహనాల పార్కింగ్ రాకపోకలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూస్తున్నారు. పోలీస్ శాఖ వారు ఎలాంటి ఆలోచనల జరగకుండా భద్రత ఏర్పాట్లు చేశారు. చలివేంద్రాల ఏర్పాటు వేసవికాలం దృష్ట్యా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే స్వాములకు భక్తులకు మార్గమధ్యంలో ఆలయ అధికారులు మరియు స్వచ్ఛందంగా భక్తులు చలివేంద్రాలను ఏర్పాటు చేసి దాహాన్ని తీరుస్తున్నారు. ఉచిత బస్సు సౌకర్యం చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తుల మరియు దీక్ష స్వాముల సౌకర్యార్థం బొజ్జ పోతన్న పార్కింగ్ స్థలం నుండి దేవస్థానం వరకు 2 ఉచిత బస్సు సౌకర్యం దేవస్థానం వారిచే ఏర్పాటు చేసినట్లు కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు.



## నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి నామినేషన్ కు మండలం నుండి భారీగా బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి) : నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా టి.జీవన్ రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా సోమవారం మెట్ పల్లి మండలం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలివెళ్లి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జీవన్ రెడ్డి ని ఎంపీగా పెద్ద మెజార్టీతో గెలిపించాలని, అదేవిధంగా మన మండలము లో ఎక్కువ శాతం ఓట్లు వచ్చే విధంగా మనమంతా కృషి చేయాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కిషన్ సెల్ మండల అధ్యక్షులు పిడుగుతి రుపతిరెడ్డి ,,నాయకులు దిలీప్, రాజేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, అల్లూరి సురేందర్ రెడ్డి, హరీష్ కుమార్ గుప్తా, అంజిరెడ్డి, అనిరెడ్డి రాజు, గోపిడి లక్ష్మి నరసయ్య ,నూతల పెద్దరాజు రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మండలం వేంపేట్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది మాజీ పిపి ఎల్లాల మధుసూదన్ రెడ్డి 100 మంది అనుచరులతో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పార్లమెంటు అభ్యర్థి మాజీ మంత్రివర్యులు ప్రస్తుత పట్టభద్రులు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికల నర్సారెడ్డి, ఆకుల లలిత సమక్షంలో మాజీ ఎమ్మెల్యే ఇరవత్రి అనిల్ ల సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో కొమిరెడ్డి లింగారెడ్డి, గంగోని, బాలయ్య, పుప్పాల శంకర్, తదితరులు పాల్గొన్నారు, మండల పరిధిలో గల 100 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## కూచిరాజ్ పల్లిలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమ

మంథని,ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) వార్డు సందర్శనలో భాగంగా మున్సిపల్ పరిధిలోని కుచిరాజ్ పల్లి లో మున్సిపల్ చైర్మన్, పర్యటించారు. కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలో ఎక్కడ అవసరం ఉంటే అక్కడ వీలైనంత తొందరగా మౌలిక సదుపాయాలను కల్పిస్తామని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో ఏర్పాటుకు మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, కౌన్సిలర్లు నక్క నాగేంద్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాపారావు తదితరులు పాల్గొన్నారు.



# ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

**సిపిఐ (ఎం ఎల్) జిల్లా కార్యదర్శి రాజన్న పిలుపు**



గోదావరిఖని, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐ (ఎం ఎల్) జిల్లా కార్యదర్శి రాజన్న పిలుపు ఇచ్చారు. సోమవారం గోదావరిఖని ఈఫ్ట్ కార్యాలయంలో న్యూడెమోక్రసీ కేంద్ర రాష్ట్ర పిలుపులో భాగంగా పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వి ఐ లెనిన్ 154వ జయంతి, సి పి ఐ (ఎం–ఎల్) పార్టీ 55.వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసువులు బాసిన అమర వీరయోదులకు, విఐ లెనిన్ కు సంతాప సూచికంగా ఎర్రజెండా ఎగురవేసి మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం జరిగిన సభ లో కే.రాజన్న మాట్లాడుతూ మార్క్సిస్టు మహోపాధ్యాయులు ప్రపంచ పీడిత ప్రజల విముక్తి మార్గ నిర్దేశకుడు వి ఐ.లెనిన్ చంద్ర పుల్లారెడ్డి, చారు మజుందార్ ,తరిమిల నాగిరెడ్డి, దేవులపల్లి ల నాయకత్వంలో సి పి ఐ (ఎం–ఎల్) పార్టీ ఆవిర్భావించందని ,అప్పటి నుండి నేటి వరకు దేశంలో తరిమెల నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చారు మజుందార్, సత్యనారాయణ సింగ్,పొట్ల రామ నర్సయ్య, నీలం రామచంద్రయ్య, పైల వాసుదేవరావు, రాయల సుభాష్ చంద్రబోస్, ఎల్లన్న, లింగన్న లాంటి ఎంతోమంది అమర వీరులు తన ప్రాణాలను పణంగా పెట్టి పీడిత తాడిత ప్రజల కోసం దున్నే వాడికే భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేద ప్రజలకు పంచారన్నారు.ఆ వీరుల స్ఫూర్తితో ఈ దేశంలో నూతన ప్రజా స్వామిక విప్లవ సాధనకు విప్లవ పార్టీ లు ఐక్యం కావాలన్నారు.ఈ దేశంలో మతోన్మాద బిజెపి 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.దేశానికి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రమాద కరమని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఈ నరేష్ అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా నాయకులు చిలుక శంకర్, పి ఓ డబ్లు జిల్లా అధ్యక్షురాలు కే. జ్యోతి, పార్టీ నాయకులు ఎం దుర్గయ్య,బి.బుచ్చయ్య,ఎం.కొమరయ్య ,ఎడ్ల రవికుమార్, డి రాజేశం, పి.మొండయ్య, గుండు రాజన్న, ఐ. సాంబయ్య, గొట్టె వెంకన్న,పయ్యావుల శ్రీకాంత్, డి రవీందర్,అర్ రాయమల్లు,యు. నంబయ్య,సదానందం,గొట్టె శంకర్, అరుణోదయ కళాకారులు సిహెచ్ అబేద్నేగో, కాసర్ల మల్లేశం.కాం పెల్లి మల్లేశం, జనగామ రాజన్న పాల్గొన్నారు.

### భూవివాదంలో మీడియటర్ గా వ్యవహరిస్తున్న

# మేడిపల్లి గ్రామ కార్యదర్శి పై కలెక్టర్ కు ఫిర్యాదు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామంలో తన స్థలంలో తన నిర్మాణానికి అనుమతి కోసం వెళ్తే అనుమతి ఇవ్వకుండా, పైగా ఈ స్థలంలో అభ్యంతరం తెలిపిన వారితో రాజీ చేసుకో అంటూ ఉచిత సలహా ఇవ్వడంతో పాటు, మధ్యవర్తిత్వం వ్యవహరించిన మేడిపల్లి గ్రామ కార్యదర్శి పై అదే గ్రామానికి చెందిన బాధితురాలు అడెపు సౌమ్య జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసింది. వివారాల్లోకి వెళ్తే మెట్ పల్లి మండలం మేడిపల్లి పడమర గ్రామానికి చెందిన ఆడెపు సౌమ్య తన స్థలంలో షటర్ నిర్మాణం కోసం టీయస్ బిపాస్ ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోగా, గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం వాళ్ళు అభ్యంతరం తెలుపుతున్నారు అంటూ గ్రామ కార్యదర్శి అనుమతి పత్రాన్ని పెండింగ్ లో పెట్టింది మున్నూరు కాపు సంఘం వారు ఎందుకు అభ్యంతరం తెలుపుతున్నారో, వారి వద్ద ఉన్న ఆధారాలు, పత్రాలు తనకి ఇవ్వకపోవడంతో సౌమ్య సివిల్ కోర్టుకి వెళ్లి వారిపై ఇంజెంక్షన్ ఆర్డర్ సైతం పొందింది. కోర్టు కేసుకి నిరసనగా అట్టి స్థలంలో సిమెంట్, ఇటుకల్ని తొలగించిన మున్నూరు కాపు సంఘ సభ్యులపై ఏప్రిల్ 12 న పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు కూడా ఆమెకి ఎలాంటి న్యాయం చేయలేకపోయారు. చివరకు కోర్టు అనుమతితో సౌమ్య తన స్థలంలో తాను పిల్లర్ల నిర్మాణం కోసం గుంతలు తవ్వుకోగా, తవ్విన గుంతలు పూడ్చివేయలంటూ, లేదంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కార్యదర్శి ఈ నెల 18 న నోటీసు పంపడంతో గత్యంతరం లేక తాను ఏక పక్షంగా వ్యవహరించిన ఆమెపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి తనకి న్యాయ చేయాలని కలెక్టరుకి ఫిర్యాదు చేశానని బాధితురాలు చెప్పింది.



# రిషి ద ప్లే స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



కరీంనగర్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ మారుతి నగర్ లో గల రిషి ద ప్లే స్కూల్లో సోమవారం ఘనంగా పట్టభద్రుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిషి విద్యాసంస్థల చైర్మన్ కామారపు చెన్నప్ప హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పన్నెండవ శతాబ్దంలో ఐరోపాలోని మొదటి విశ్వవిద్యాలయాల నుండి గ్రాడ్యుయేటింగ్ విద్యార్థులకు వేడుకలు జరిగాయన్నారు. ఆ సమయంలో లాటిన్ పండితుల భాష. యూనివర్సిటాస్ అనేది బోధించడానికి లైసెన్సో కూడిన మాస్టర్స్ (MAలు వంటివి) గిల్డ్. "డిగ్రీ" మరియు "గ్రాడ్యుయేట్" గ్రాడ్యుయేట్ నుండి వచ్చాయి, అంటే "స్టెప్". మొదటి దశ బ్యాచిలర్ డిగ్రీలో ప్రవేశం. రెండవ దశ మాస్టర్స్ స్టెప్, గ్రాడ్యుయేట్కు విశ్వవిద్యాలయాలలో ప్రవేశం, బోధించడానికి లైసెన్స్ ఇవ్వడమన్నారు. గ్రాడ్యుయేషన్ కోసం సాధారణ దుస్తులు గౌను, హుడ్, లేదా మధ్య యుగాలలో విశ్వవిద్యాలయ సిబ్బంది రోజువారీ దుస్తుల నుండి స్వీకరించబడిన టోపీలు, ఇది మధ్యయుగం వారు ధరించే వస్త్రధారణపై ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులకు చైర్మన్ చెన్నప్ప గ్రాడ్యుయేషన్ డే వేడుకల సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కామారపు కౌశల్, అడ్మిన్ రజిత, మహిళా టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిట్టుపల్లి చెరువులో నీళ్లు తాగి మూడు టన్నుల చేపలు మృత్యువాత

**తమను ప్రభుత్వమే ఆదుకోవాలని మత్స్య కారుల విజ్ఞప్తి**



మంథని, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) మంథని మండలం బిట్టుపల్లి చెరువులో సుమారు మూడు టన్నుల చేపలు మృత్యువాత పడ్డాయని మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు గంగుల శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మారం (గద్దల పల్లి)బిత్తుపల్లి గ్రామాల్లో దాదాపు 100 కుటుంబాల మత్స్యకారులు బిట్టుపల్లి పెద్ద చెరువులో చేపల చేపల పెంపకం చేపట్టామని అన్నారు. గత ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వమే ఉచితంగా చేపలు పంపిణీ చేసిందని తెలిపారు. గత వర్షాకాలంలో ఉచితంగా పంపిణీ చేసిన చేపలను బిట్టుపల్లి గ్రామ చెరువులో పెంపకానికి వేశామని తెలిపారు.ప్రస్తుతం చెరువు కింది ఆయకట్టు రైతులు తమ పంట పొలాలకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్లు రాకపోవడంతో చెరువులో ఉన్న నీళ్లను మోటార్ల ద్వారా వరి పంటకు వినియోగించుకున్నారన్నారు.ఈ చర్య వల్ల వల్ల చెరువులో ఉన్న చేపలు 99 శాతం చనిపోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా బిట్టుపల్లి ముదిరాజ్ సొసైటీ అధ్యక్షుడు గంగుల శంకర్ మాట్లాడుతూ సుమారు 3 లక్షల రూపాయల మేరకు చేపలు చనిపోవడం జరిగిందని మత్స్య కార్మికులకు భారీగా నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వెంటనే స్పందించి ఇరు గ్రామాల మత్స్య కార్మికులకు ఆర్థిక సహాయము అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని తమను ఆదుకోవాలని వేడుకుంటున్నామన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

**ఎస్పీ అఖిల్ మహాజన్**
**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 14 ఫిర్యాదులు స్వీకరణ**

సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి) ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10 గంటల నుండి 3 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తు న్నామని,అందులో భాగంగా సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల



నుండి వచ్చిన అర్జీదారుల నుండి 14 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీ క్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవ లందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలం భిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్య లను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్య మైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ప్రజల్లో నమ్మకాన్ని చేకూర్చేలా బి ఎస్ ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ర్యాలీ

**పార్లమెంట్ ఎన్నికలలో అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి**
**జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్,**
**వీణవంక ఎస్సై తిరుపతి**

జమ్మికుంట, ఏప్రిల్22 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వీణవంక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ ర్యాలీ వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట రూరల్ సి ఐ కిషోర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల భాగంగా ప్రజల్లో ఓటుపై నమ్మకాన్ని, విశ్వాసన్ని కల్పించే దిశగా పోలీస్, బిఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని తెలపారు.ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులకు గురికా





కుండా స్వేచ్ఛ గా వచ్చి తమ ఓటు హక్కు వినియోగిం చుకోవాలని అన్నారు.ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు...అనంతరం వీణవంక ఎస్సై తోట తిరుపతి మాట్లాడుతూ నియోజక వర్గంలో పోలింగ్ కేంద్రాలను అతి సమస్యాత్మకంగా ఉన్న వాటిని గుర్తించినందున ముందు జాగ్రత్తలు తీసు కుంటున్నామని వివరించారు. ప్రజలందరూ స్వతంత్రంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, వీణవంక ఎస్సై తోట తిరుపతి,పోలీస్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంటు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు**
**కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల నామినేషన్ కు తరలివెళ్ళిన నేతలు**

సిరిసిల్ల, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు నామినేషన్ వేస్తున్న సందర్భంగా సిరిసిల్ల నుండి తరలి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కొరకు పాటుపడే నాయకుడు వెలిచాల రాజేందర్ రావు అని అన్నారు. కాంగ్రెస్ నాలుగు మాసాల లోపే ఎన్నికలు ఇచ్చిన హామీలను



నాలుగింటిని అమలు చేసిందని, రైతులకు ఆగస్టు లోపే రెండు లక్షలు రుణమాఫీతో పాటు వచ్చే సీజన్లో వడ్లకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయలు అదనంగా ఇస్తానన్న ఘనత మన కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో వెలిచాల రాజేంద్రరావును భారీ మెజారిటీతో గెలిపించాలని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కరీంనగర్ పార్ల మెంటును బహుమతిగా ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కరీంనగర్ పార్లమెంటు కూడా అభివృద్ధి చెందు తుందని అన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్, బెజెపీ పాలనలో కరీంనగర్ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. , బిజెపిని నమ్మి మరోసారి మోసపోవద్దని సూచించారు. మత మతతత్వంతో ఓట్లు దండుకోవాలని చూస్తున్న బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు.



## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**ఎంఈఓ దూస రఘుపతి**

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి) 28 ఏండ్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి వృత్తినిబద్ధ తతో ఉపాధ్యాయ వృత్తికి మల్లారపు పురుషోత్తం వన్నెతెచ్చా రని మండల విద్యాధికారి దూస రఘుపతి పురుషోత్తం గారి సేవలను కొనియాడారు. మొదట సిరిసిల్లలో ప్రైవేటు పాఠశా లలను స్థాపించి నిబద్ధతతో పనిచేసి స్థానికంగా ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి విద్యార్థులను ఉన్నత స్థానాలకు ఎదిగేలా తీర్చిదిద్దారని అన్నారు. ప్రభుత్వ ఉపా ధ్యాయుడిగా పురుషోత్తం ఎక్కడ పని చేసినా అక్కడ పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని, సిరిసిల్ల పట్టణంలో కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలలో స్టాఫ్ సెక్రటరీ బాధ్యతకు వన్నెతెచ్చారని అన్ని రంగాల్లో కుసుమ రామయ్య బాలురున్నత పాఠశాల అభివృద్ధి చెందేలా విశేష కృషి చేశారని అన్నారు. బోధనతోపాటు సామాజిక సేవలో, ఉపాధ్యాయ సంఘం నాయకుడుగా వారు విశిష్ట గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు లకావత్ మోతిలాల్ ,నెహ్రూ నగర్ ఉన్నత పాఠశా ల ప్రధానోపాధ్యాయులు భాగ్యరేఖ, విశ్రాంత జిల్లా ఉపవిద్యా ధికారి మల్లారపు రఘుపతి, విశ్రాంతర ప్రధానోపాధ్యాయులు మల్లారపు ప్రసాద్, సహ ధర్మచారిని మల్లారపు మాధవి, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలను ప్రారంభించిన అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముత్తయ్య రెడ్డి



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి ) : మెట్ పల్లి లోని మినీ స్టేడియంలో సోమవారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి ప్రారం భించారు. విద్యార్థుల పరిచయ కార్యక్రమం అనంతరం క్రీడా కారులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుండి క్రీడల పట్ల దృష్టి సారించాలని క్రీడల వల్ల స్నేహభావం పెరుగుతుం దని క్రీడలతో మానసిక ఉల్లాసం పెరుగుతుందని స్నేహభావం ఏర్పడతాయని చిన్నతనం నుండి గెలుపు ఓటములు సహజంగా తీసుకోవాలని క్రీడాకాలను సూచించారు. జిల్లా నలుమూలల నుండి దాదాపు 150 మంది పాఠశాల విద్యార్థులు కళాశాలవిద్యార్థులు హాజరైనారు ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను ఈనెల 28న సూర్యాపేటలో జరిగే రాష్ట్రస్థాయి వంద మీటర్ల రన్నింగ్ 400 మీటర్స్, 800 మీటర్స్ 1500 మీటర్స్, 2000 మీటర్స్, 5కేఎం పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా అథ్లెటిక్స్అసోసియేషన్ ఉపాధ్యక్షులు గజెల్లి రాందాస్, సంఘ సభ్యులు వ్యాయామ ఉపాధ్యాయులు, ఎస్ శ్రీలత, భవాని, మరుపల్లి కార్తీక్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ ఆల్ రౌండర్ గంగాధర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.





## అంజన్నకు ముడుపుకట్టిన నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి

మల్యాల, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు ఆంజనేయ స్వామికి నిజామా బాద్ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ముడుపు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆయన వెంట జగిత్యాల ఎమ్మెల్యే డా.సం జయ్ కుమార్,మాజీ మంత్రి రాజేశం గౌడ్ పాల్గొన్నారు. ఆలయ అధికారులు పూజారులు వారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.

# మాయమైపోయిన హరితహారం మొక్కలు

**ప్రభుత్వ ధనం దుర్వినియోగం**
**చేష్టలుడిగిన అధికార గణం**

మంథని, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్య క్రమంలో నాటిన మొక్కలు నాలుగు వరుసల రహదారి కోసం పెకిలించబడ్డాయి. రోడ్డు విస్తరణలో మూడు వరుసల మొక్కలు మాయం అయ్యాయి.ముందు చూపు లేని మున్సిపాలిటీ పాలకవర్గం,సింగరేణి హరిత హారం శాఖ కోట్లాది రూపాయల ప్రభుత్వ, సింగరేణి నిధులు మట్టిపాలు చేశారు.మంథని మున్సిపాలిటీలో మొక్కల పేరిట భారీగా నిధుల దుర్వినియోగం చేయడమే కాకుండా అనేక అవకతవకలు చోటు చేసుకున్నయని ఆరోపణలు వచ్చాయి. గత పాలక వర్గంలో మొక్కల పెంపకం పేరిట కాకి లెక్కల కుంభకోణం గురించి సామాజిక కార్యకర్తలు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు.అర్ అండ్ బి శాఖ అనుమతి లేకుండానే టార్గెట్ కోసం మొక్కలు నాటిన మున్సిపాలిటీ,సింగ రేణి, అటవీ శాఖ హరిత హారం విభాగం తీరా రోడ్డు విస్తరణలో ప్రభుత్వ శాఖల అనుమతి లేకుండానే పెద్ద ఎత్తున మొక్కలు ధ్వంసం చేసి ఎదారిగ మార్చారు. రహ దారుల వెంట తవ్వకాలు జరిపే సమయంలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ,ఇరిగేషన్ బోర్డు, మునిసిపాలిటీ లకు సమాచారం ఇచ్చి పనులు చేసుకోవాల్సి ఉంది. ముందు చూపు లేకుండా మొక్కలు నాటి భారీగా ప్రభుత్వ నిధుల దుర్వినియోగం చేసిన అక్రమ మొక్కల లెక్కలపై విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు.





## హనుమాన్ జయంతి ఉత్సవాలకు ముస్తాబైన అంజన్న ఆలయాలు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి) : జగిత్యాలజిల్లాఇబ్రహీంపట్నం ఇబ్రహింపట్నం మండలం లోనిగోధూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ పకీర్ కొండాపూర్ యామాపూర్ వేములకుర్తి, భర్తీపూర్,మూలరాంపూర్,ఎర్దండీ, కోమటి కొండాపూర్ కేశపూర్, కోజన్ కోత్తుర్, అమ్మకపేట్ డబ్బా, ఇబ్రహీంపట్నం, ఎర్రపూర్ గ్రామలలో మంగళవారం హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాటుకు గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామలలోని అలయకమిటీ లు,అంజనేయస్వామీ దీక్ష స్వాములు సోమవారం ఏర్పాట్లు చేశారు. అలయ ప్రాంగణం లో శుద్ధి కార్యక్రమం, అలయం లో భక్తుల సౌకర్యం కోసం చలవ పందిర్లు ఏర్పాటు చేశారు.భక్తులకు అన్నదానం చేసెందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.కాగ భక్తులు అంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

## ఘనంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ విజయాత్ర ర్యాలీ

### భారీ సంఖ్యలో పాల్గొన్న హనుమాన్ భక్తులు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి) : పట్టణంలో సోమవారం రోజున విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ హనుమాన్ విజయయాత్ర లో భాగంగా హిందూ భందావులు, హనుమాన్ దీక్షపరులు, భక్తి భావంతో హనుమాన్ విజయాత్ర ర్యాలీని ఘనంగా నిర్వహించారు.సాయంత్రం ఆర పేట శివాలయం నుండి మొదలుకొని అయ్యప్ప దేవాలయం వరకు ఘనంగా భారీ ర్యాలీగా హనుమాన్ దీక్ష స్వాములు, హిందూ బంధువులతో ఘనంగా ర్యాలీ తీయడం జరిగింది. హనుమాన్ విజయ యాత్ర ర్యాలీ పలువురు భక్తులనుఆకర్షింపజేసింది.

## 13 మంది నామినేషన్ల దాఖలు

కరీంనగర్, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి): లోక్ సభ స్థానానికి పోటీ చేసేందుకు 13 మంది సోమవారం నామినేషన్లను దాఖలు చేశారు. జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి తన చాంబర్లో నామినేషన్ పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. మొత్తం నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు నాయకులతో కలిసి వేర్వేరుగా అందజేశారు. నామినేషన్లు దాఖలు చేసిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. వెలిచాల రాజేందర్ రావు (కాంగ్రెస్ అభ్యర్థి, నాలుగు సెట్లు), చింత అనిల్ కుమార్ పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా, దేవునూరి శ్రీనివాస్ (ఇండిపెండెంట్), బంక రాజు (ఇండిపెండెంట్), అబ్బడి బుచ్చిరెడ్డి (ఇండిపెండెంట్), తాళ్లపల్లి అరుణ (ఆధార్ పార్టీ), గట్టు రాణా ప్రతాప్ (సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా), చిలువేరు శ్రీకాంత్ (ధర్మ సమాజ్ పార్టీ), గవ్వల లక్ష్మి (ఇండిపెండెంట్ అభ్యర్థి), జింక శ్రీనివాస్ (ఇండిపెండెంట్), బరిగె గట్టయ్య యాదవ్ (ఇండిపెండెంట్), లింగంపల్లి శ్రీనివాస రెడ్డి, (ఎం సిపిఐ అభ్యర్థి), ఎండీ జిషాన్ (ఇండిపెండెంట్ అభ్యర్థి) ఉన్నారు.

## నిరుపేద ఆడపిల్లలకు పెద్దన్నగా ముస్తాబాద్ ఎంపీపీ జనగామ శరత్ రావు

ముస్తాబాద్ ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల ఎంపీపీ జనగామ శరత్ రావు నిరుపేద యువతుల పెళ్లిలకు పుస్తే మట్టెలు వితరణ చేస్తూ నిరుపేద యువతులకు పెద్దన్నలా అండగా నిలుస్తున్నారు.వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని గ్రామాలలో ఎవ్వరైనా సరే పేదింటి ఆడపిల్లలకు వివాహ సమయంలో వారు కోరినచో పుస్తే మట్టెలు అందజేసి ఆడపడుచులకు అండగా, పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ క్రమంలో ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలోని నాగెల్లి చంద్రవ్వ సుధాకర్ దంపతుల కూతురు భవాని వివాహం,అలాగే నామాపూర్ గ్రామానికి చెందిన యారపు లక్ష్మి భూమయ్య దంపతుల రెండవ కూతురు స్వాతి వివాహం సోమవారం జరుగుతున్న సందర్భంగా వారి వివాహాలకు ఎంపీపీ జనగామ శరత్ రావు పుస్తె మట్టలను పంపించారు.ఇట్టి పుస్తె మట్టలను గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ దేవి రెడ్డి, తాడేపు అనిల్,ఉపాధ్యక్షుడు న్యాలం బాలగౌడ్,ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి నారాయణ,బిఆర్ఎస్వి ఉపాధ్యక్షులు బండి ఆదర్శ్ పటేల్,ఉపాధ్యక్షుడు బాలచంద్రం,మైనారిటీ సెల్ అధ్యక్షులు వకీలుద్దీన్,సోహెల్,మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగెల్లి దేవయ్య,నామాపూర్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కడమంచి దేవేందర్,మండల బిఆర్ఎస్వి ఉపాధ్యక్షులు



నాగేల్లి బాబు,సీనియర్ నాయకులు మంద బాల్ రెడ్డి,ముష్కం దేవ గౌడ్, క్యారం మల్లేష్,ముష్కం కృష్ణ, కేటీఆర్ సేన సోషల్ మీడియా నరేంద్ర చారి,సల్కం ఎల్లం అందజేశారు.ఇప్పటివరకు 35 మంది నిరుపేద యువతులకు పుస్తె మట్టేలు వితరణ చేయడం జరిగిందని వారు తెలిపారు.ఆ భగవంతుని దయ,తెలంగాణ ప్రజల అభిమానంతో నిరుపేద యువతుల వివాహాలకు పుస్తె మట్టెల పంపిణీ ఇంకా కొనసాగిస్తామని తెలిపారు. ఎంపీపీ జనగామ శరత్ రావు మంచి మనసుకు వధువు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్లాస్టిక్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్

హుజూరాబాద్ / ప్రజా జ్యోతి భూమిని కాపాడుకునేందుకు కాలుష్య రహిత సమాజం దిశగా ప్రతి ఒక్కరం కంకణబద్ధులం కావాలని, ప్రకృతిని సంరక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందని హుజూరాబాద్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని నలుబాల వేణుగోపాల్ ' ప్లాస్టిక్ సంచులు వద్దు- బట్ట సంచులు ముద్దు' ప్లాస్టిక్ నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వీధుల్లో సైకిల్ పై తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ... మనిషికి మట్టికి అవినాభావ సంబంధం ఉందని, ప్రాణకోటి మనుగడకు ఆధారమైన భూమిని కలుషితం చేసుకుంటే మన భవిష్యత్ అంధకారంలోకి నెట్టినట్లవుతుందన్నారు. ప్రజలంతా ఆలోచించాలని పర్యావరణాన్ని పరిరక్షిస్తూ భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రస్తుత నిత్యా జీవితంలో భాగమైన ప్లాస్టిక్ ను నివారించాలని. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకుంటేనే




ఆరోగ్యంగా ఉంటామన్నారు. తాత్కాలిక సౌలభ్యం కోసం వాడుతున్న ప్లాస్టిక్ తో అప్పటి మట్టుకు అవసరాలు తీరిన దీర్ఘకాలికంగా అనేక ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదముందన్నారు. మనుషులతో పాటు సమస్త ప్రాణ కోటి జీవించేందుకు అర్హత ఉందని, కానీ నేడు విస్తరిస్తున్న నాగరీకరణ కారణంగా పచ్చని అడవులు నశించిపోతున్నాయని, అరుదైన జీవజాతులు కనుమరుగై పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పక్షులు అంతరించిపోతుండటంతో జీవ సమతుల్యత దెబ్బతింటోందని, అందరికీ చెందాల్సిన ధరిత్రి కేవలం మనిషి స్వార్థంతోనే వినాశనానికి దారితీస్తుందని ఆయన అన్నారు. ఇష్టారీతిన ప్లాస్టిక్ వాడకం, నేల పైనే చెత్త చెదారాలు, నదులను కలుషితం చేయడం, అడవులు నరికి వేయడం వంటి సమస్యలతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, నీటి నిల్వలు తగ్గుతున్నాయన్నారు. మనకు ఉన్నది ఈ భూమి ఒక్కటేనని, ఇదే మన ఇల్లుగా, ఆస్తిగా భవిష్యత్ తరాల కోసం సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇందు కోసం ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, వనరులను సంరక్షించాలని, పర్యావరణ హితమైన విధానాలను అవలంభించాలని కోరారు. ఐక్యరాజ్య సమితి ప్లాస్టిక్ మీద ప్లానెట్ యుద్ధంగా పిలుపునివ్వడం గొప్ప విషయమన్నారు. ప్లాస్టిక్ నివారణ పై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకుంటూ ప్రజల్లో చైతన్యం కల్పించాలని కోరారు.

## భూసార పరీక్షలపై రైతులకు వ్యవసాయ విద్యార్థుల అవగాహన

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం నాలుగవ రోజులో భాగంగా రైతులకు భూసార పరీక్షపై సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. మట్టి నమూనా ఎక్కడ ఎలా ఎప్పుడు తీసుకోవాలి, వాటి యొక్క ఫలితాలు భూమి ఆరోగ్య కార్డులు ఎలా ఇస్తారో రైతులకు వివరించారు. తరువాత అంగన్వాడీలో చిన్న పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు చిరుధాన్యాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ దేశ ప్రజల్లో ఎక్కువమంది బాధపడుతున్న రక్తహీనత పిల్లల్లో ఎదుగుదల లోపం మధుమేహం, ఊబకాయం వంటి రుగ్మతలకు వరి, గోధుమ ఆహార పదార్థాలు మూల కారణం అని తెలిపారు. వరి గోధుమల నుంచి జొన్నలు కొర్రలు వంటి చిరుధాన్యాల వైపు దృష్టి మళ్లిస్తే అనేక విధాలుగా మేలు జరుగుతుంది అని తెలియజేశారు. ఇందులో భాగంగా చిరుధాన్యాలతో వివిధ రకాల వంటకాలు చేసి వాళ్లకు చిరుధాన్యాల యొక్క పోషక గుణాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. టి అరుణ్ బాబు, కె.భవ్యశ్రీ, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.



## కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు నామినేషన్

కరీంనగర్, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు సోమవారం నామినేషన్ దాఖలు వేశారు. కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ శాసనసభ్యులు డా కవ్వంపల్లి సత్యనారాయణ, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, హుజురాబాద్,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలు వోడితల ప్రణవ్, పురుమల్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ నగరంలోని జ్యోతిబా పూలే మైదానం నుండి కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ రాష్ట్ర,జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు.






### టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షల ఫలితాలు విడుదల

వేములవాడ, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి): ఫిబ్రవరి–2024లో జరిగిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షల ఫలితాలు విడుదల అయినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఏ రమేష్ కుమారు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల మార్క్స్ మెమోలను బీఎస్ఈ.తెలంగాణ.గట్.ఇన్ వెబ్సైట్ లో ఉంచబడినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు వారి రోల్ నెంబరు పుట్టిన తేది వివరములను నమోదు చేయడం ద్వారా డౌన్లోడ్ చేసుకునే వీలుంటుందన్నారు. అభ్యర్థుల పాస్ సర్టిఫికెట్లు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయమునకు వచ్చిన తర్వాత, అభ్యర్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

### ఆర్పీలకు, మహిళలకు ఓటు హక్కు, వినియోగ అవగాహన కార్యక్రమం



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ల సూచనల మేరకు స్వీపు కార్యక్రమంలో భాగంగా ఆర్పీల తో పాటు పలువురు మహిళాసోదరీమణులకు ఓటు హక్కు వినియోగ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహిళలకు మెహింది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, గుర్రం రత్నాకర్, సానిటేషన్ ఇంచార్జ్ లతో పాటు పలువురు మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

### కలెక్టర్ ఆదేశాలతో అవగాహన కార్యక్రమం



మల్యాల, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు పుణ్యక్షేత్రంలో జిల్లా కలెక్టర్ యాశ్మీన్ భాష ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి భీమ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులు సోమవారం భక్తులకు ఓటుహక్కు పై అవగాహన మరియు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి అందరు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మరియు కళాకారులు మహిపాల్,మల్లిక్ తేజ, రాజేందర్, ప్రవీణ్, అశోక్, రమేష్, సురేష్, ప్రకాష్, పోచయ్య, రాజ్ కుమార్, రాజేశ్వరి, రమ్య పాల్గొన్నారు.

### డాక్టర్ నవీన్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగారెడ్డి కృష్ణారెడ్డి

హుజూరాబాద్ / ప్రజా జ్యోతి : ప్రముఖ వైద్యుడు డాక్టర్ ముక్క కృష్ణమూర్తి తనయుడు డాక్టర్ నవీన్ డాక్టర్ స్వాతి గార్ల కుమారుడు నివేశ్ (20) ఆదివారం రోజు. అమెరికా లోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానిభూతిని తెలియజేయడం జరిగింది ఆయన వెంట పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు కౌన్సిలర్ పైళ్ళ వెంకటరెడ్డి పట్టణ శాఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వలసవాదులతో అభివృద్ధికి ఆటంకం

**అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే**
**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచింది**
**సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి ఈశ్వర్

గోదావరిఖని, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) వలసవాదులతో అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, అలాంటి వారికి ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల సమావేశం నిర్వహించారు. కొప్పుల ఈశ్వర్అతిధిగా హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకొని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేసిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కొత్త మండలాలు, నియోజకవర్గాలు, కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకొని ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలను ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.



నష్టపోయిన రైతులను పెద్దపల్లి ఎమ్మెల్యే ఒక్కసారి అయిన కలసి వారికీ మద్దతు తెలు పలేదని,ఎండిపోయిన పంటలను ఎందుకు పరిశీలించలేదని ప్రశ్నించారు. పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను ఎంతో అభివృద్ధి చేసారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో కష్టాలు, ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మళ్లీ ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించుకోవాలని ప్రజలకు కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దాసరి ఉష పాల్గొన్నారు.

# వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

**దుద్దిల్ల శ్రీను బాబు**

మంథని, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ ఖాయమని దుద్దిళ్ళ శ్రీను బాబు అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా కల్వచర్ల ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీను బాబు , కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం



వంశీకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ వంశీ కృష్ణ ఎంపీగా విజయం సాధిస్తే నియోజకవర్గానికి ఎంతగానో మేలు చేస్తారని శ్రీను బాబు అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగిన వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి శ్రమించాలన్నారు. అనంతరం మంథని పట్టణములో పెంజేరు కట్ట హనుమాన్ దేవాలయంలో చేసిన దుద్దిల్ల శ్రీను బాబు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి,మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి) సిరిసిల్ల పట్టణంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూ నగర్ పాఠశాల లో వార్షికోత్సవ వేడుకలు హెచ్.ఎం కేశవరాజు గణేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ. పాఠశాల యొక్క నివేదికను సమర్పించి, విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని భవిష్యత్తు నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజన్నసిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ. పాఠశాలకు కావలసిన సౌకర్యాలు, ఉపాధ్యాయుల కొరత లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.మండల విద్యాధికారి దూస రఘుపతి మాట్లాడుతూ. మండలంలో ఈ పాఠశాల నెంబర్ వన్ స్థానంలో ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు,ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు.కాంప్లెక్స్ హెచ్ఎం లకావత్ మోతిలాల్ మాట్లాడుతూ. విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతిభను చాటుతున్నారని విద్యార్థుల ప్రగతిని ప్రశంసించారు. జడ్పీహెచ్ఎస్ హెడ్మిస్ట్రెస్ భాగ్య రేఖ మాట్లాడుతూ. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూ నగర్ అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో ఉందని కొనియాడారు. అనంతరం విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య నృత్య ప్రదర్శనలు చేయడం జరిగింది.తరువాత ఐదో తరగతి విద్యార్థులు కేక్ కట్ చేసి ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపిసి. చైర్ పర్సన్ చిలుక అరుణ, ఉపాధ్యాయులు సునీత, వాసాల హరిప్రసాద్, మేఘమాల, అమూల్య, రాధిక,దివ్య,భార్గవి, సుధశ్రీ,కరుణ, విద్యార్థులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజలకు యువతకు డ్రగ్స్పై అవగాహన

**తెలంగాణ సంస్కృతి సారథి కళాబృందం ఆధ్వర్యంలో**

ముత్తారం ఏప్రిల్ ,22 (ప్రజా జ్యోతి) సోమవారం రోజు ముత్తారం మండలం ఓడేడు, కేసనపల్లి, గ్రామాలలో. తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులచె పరిసరాల పరిశుభ్రత డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు , ఆడపిల్లలని పుట్టనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్ధం బేటి బచావో బేటి పడావో అని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.మరియు ప్రభుత్వ పథకాల పైన అవగాహన కల్పించడం జరిగింది యువత పెడుతూవ పట్టకుండా మంచి మార్గంలో నడవాలని నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లలో అనారోగ్యాలతో చాలామంది యువత మరణాలపాలవుతున్నారు తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో



అమలవుతున్న రెండు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు డి పి ఆర్ ఓ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు జనగామ రాజనర్సు ఈదునూరి పద్మ కోంద్ర వెంకన్న గౌడ్ ఇల్లందుల మల్లేష్ గౌడ్ సలేంద్ర రాజన్న దీకొండ శ్రావణ్ బుర్ర శంకర్ కన్నూరి రేణుక కట్కూరి శ్రీవల్లి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## స్వతంత్ర్య అభ్యర్థిగా మారుతి నామినేషన్ దాఖలు



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 22 : పెద్దపల్లి పార్లమెంటు బరిలో మరో స్వతంత్ర్య అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం మారుతి సోమవారం తన నామినేషన్ పత్రాన్ని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్ ఖానుకు సమర్పించారు. అనంతరం మారుతి మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా ఎస్సి, ఎస్టీ, బిసి, ఉపకులాల వెనుకబాటు తనంపై ప్రభుత్వాలతో పోరాటాలు జరిపినట్లు తెలిపారు. తనను గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే పేదప్రజల పక్షాన నిలబడుతానని హామీ ఇచ్చారు. పార్లమెంటు పరిధిలో ఎస్సి, బిసిల ఓట్లు అధికంగా ఉన్నాయని, ఓటర్లు తమ పిల్ల భవిశ్యత్తును దృష్టిలో ఉంచుకొని ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు. బడుగుల ఓట్లతో గెలిచి పార్లమెంటులో నియోజకవర్గ అభివృద్ధి గురించి ప్రశ్నిస్తానని మారుతి ధీమా వ్యక్తం చేశారు.